నవభూమి
జిల్లా అనుబంధం
02 మార్చి ,2025 ఆదివారం | పేజీలు:11
www.epaper.navabhoomi.in

### పేదరికం నుంచి బయటకు తీసుకురావడమే

# లక్ష్యంగా పి4



జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** ఆర్థికంగా అత్యంత వెనుకబడిన కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావడమే పి4 లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు.ఆర్థికంగా అత్యంత వెనుకబడిన కుటుంబాల సర్వే,పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్ కార్యక్రమంపై జిల్లా అధికారులు, ఎంపీడీవోలు,తహసిల్దార్లకు స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం ద్వారా శనివారం అవగాహన,శిక్షణ కార్యక్రమం కలెక్టర్ నిర్వహించారు. సమాజంలో ఆర్థికంగా అత్యంత వెనుకబాటులో ఉన్న నిరుపేద కుటుంబాలను గుర్తించడం కొరకు ఈనెల 8 తేదీ నుంచి 18వ తేదీ వరకు సర్వే చేయాలని కలెక్టర్ చెప్పారు.సచివాలయాల సిబ్బంది ద్వారా సర్వే ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.సమాజంలో 20 శాతంగా ఉండే నిరుపేదల్కైన కుటుంబాల వివరాలు సేకరించాల్సి ఉందన్నారు.అత్యంత ఉన్నతమైన ఆదాయం పొందుతున్న కుటుంబాలు సమాజంలో పది శాతం ఉన్నట్లు అంచనాల మేరకు ప్రాథమిక సర్వే చేయాలన్నారు.పి4 సర్వే ద్వారా గుర్తించిన నిరుపేదలకు అత్యంత ఆదాయం పొందుతున్న కుటుంబాల నుంచి ఆర్థిక చేయూతనందించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం మార్చి 8వ తేదీన ప్రారంభించనుందన్నారు.నిరుపేద కుటుంబాలకు ఆర్థిక వనరులను సమకూర్చడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు.పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్) విధానం ద్వారా పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.జిల్లాలో సుమారుగా 90 వేల కుటుంబాలు ఆర్థికంగా అత్యంత వెనుకబడి ఉంటాయన్నారు.వీరి వివరాలను సచివాలయాల సిబ్బంది పక్కాగా మొబైల్ యాప్‌లో పొందుపరచాలన్నారు.సర్వే ప్రక్రియ జాగ్రత్తతో ప్రకడ్బందీగా నిర్వహించాలన్నారు.నిరుపేదల సర్వే వివరాలను గ్రామసభలలో ప్రకటించిన తదుపరి ప్రజల ఆమోదంతోనే నిర్ధరణ చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు.మొబైల్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు సర్వే వివరాలను సచివాలయాల సిబ్బంది నమోదు చేయాలని ఆదేశించారు.కులాలకు సంబంధం లేకుండా నిరుపేదలను గుర్తించడం కొరకు 27 రకాల ప్రశ్నలతో వారి వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు.అందులో కీలకమైన ఏడు రకాల ప్రామాణికల ఆధారంగా అత్యంత నిరుపేదలను ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు.సర్వే నిర్వహించే సచివాలయాల సిబ్బందిని ఎంపీడీవోలు,మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు.సర్వే కార్యక్రమం,యాప్ పనితీరుపై తొలుత అధికారులు,తదుపరి మండల స్థాయిలో సచివాలయాల సిబ్బందికి శిక్షణలు ఇవ్వాలన్నారు.ప్రజలు సహకరించేలా విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. శిక్షణ,అవగాహన కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్,అనుబంధ శాఖల జిల్లా అధికారులు,నియోజకవర్గ,మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

### అనుమతుల ప్రకారమే భవన

# నిర్మాణాలు జరిగేలా చర్యలు చేపట్టండి




### నుడా ఆధ్వర్యంలో నగరాలు,పట్టణాల

# అభివృద్ధికి కృషి చేయాలి

- నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్
- నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి
- ప్రజలకు అందుబాటు ధరలలో ఇంటి స్థలాలు
- నుడా అథారిటీ సమావేశంలో 21 అజెండా అంశాలకు ఆమోదం



**నెల్లూరు,మార్చి 1,(నవభూమి)::**నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ (నుడా) ఆధ్వర్యంలో నెల్లూరు నగరంతో పాటు పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ నుడా కమిటీ సభ్యులు, అధికారులకు సూచించారు. శనివారం నెల్లూరు నగరంలోని వేదాయపాలెం గాంధీనగర్‌లో గల నుడా కార్యాలయంలో నుడా అథారిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆనంద్,నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,నుడా వైస్ చైర్మన్ సూర్యతేజ, నుడా అథారిటీ సభ్యులు హాజరైయ్యారు.తొలుత 21 అజెండా అంశాలను కమిటీ ఆమోదం కోసం నుడా జూనియర్ అకౌంట్ ఆఫీసర్ సురేష్ చదివి వినిపించారు.నుడా కార్యకలాపాల కోసం సిబ్బంది నియామకం,లేఅవుట్ల అభివృద్ధి, బడ్జెట్ కేటాయింపులు అజెండాలో ప్రధాన అంశాలుగా పొందుపరిచారు.అజెండాలోని అంశాలవారీగా సభ్యుల సమక్షంలో కలెక్టర్ సమీక్షించి ఆమోదించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు నగర అభివృద్ధితో పాటు నుడా పరిధిలోని ప్రాంతాల్లో మంచి లేఅవుట్లు వేసి ప్రజలకు తక్కువ ధరకు ఇంటిస్థలాలు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఒక ప్రత్యేక కార్యాచారణతో పనిచేయాలని పిలుపునిచ్చారు.నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని పలు పట్టణాలు, పంచాయతీల్లో అన్ని అనుమతులతో ఎంఐజి లేఅవుట్లు, నుడా ఆధ్వర్యంలో లేఅవుట్లు వేసి తక్కువ ధరకు ఇంటి స్థలాలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు.అనుమతులు లేని లేఅవుట్లలో ప్లాట్లు కొనవద్దని ప్రజలకు సూచించారు.ప్రభుత్వ భూములను ఆక్రమించి లేఅవుట్లు వేస్తున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని,ఆ భూమిని నుడా స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించారు.మన నెల్లూరు ప్రత్యేకతను చాటేలా ఐ లవ్ యు నెల్లూరు సెల్ఫీ బోర్డులను కలెక్టరు కార్యాలయంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఏర్పాటు చేయాలని విన్నవించారు.అలాగే నగరంలోని షాపింగ్ కాంప్లెక్సులు,దుకాణాలు,పాఠశాలలు, కళాశాలల వద్ద ఐ లవ్ యు నెల్లూరు సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఆ నియోజకవర్గాల పేరుతో సెల్ఫీ పాయింట్లను అందంగా ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో నగరంలోని ఇనుగాలమ్మ గుడి సమీపంలో ఎన్‌టిఆర్ నెక్లెస్ రోడ్డు వద్ద తాను ఏర్పాటుచేసిన ఐలవ్‌యు నెల్లూరు సెల్ఫీ పాయింట్ చాలా అందంగా ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. అదేతరహాలో మంచి ప్రదేశంలో ఇప్పుడు ఏర్పాటుచేస్తామన్నారు.వైస్ చైర్మన్,మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ మాట్లాడుతూ 11మంది నుడా అథారిటీ సభ్యుల ఆధ్వర్యంలో నుడా అథారిటీ సమావేశం నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు.కొత్త లేఅవుట్ల ఏర్పాటు, నుడా అభివృద్ధి కార్యక్రమాలు, నుడా బడ్జెట్‌కు కమిటీ ఆమోదం తెలిపినట్లు వైస్ చైర్మన్ చెప్పారు. నుడా ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.ఈ సమావేశంలో ఇరిగేషన్,ఆర్ అండ్ బి ఎస్‌ఈలు దేశ్‌నాయక్,గంగాధర్, పరిశ్రమల శాఖ జిఎం ప్రసాద్,ఆర్డీవో వంశీకృష్ణ, ముఖ్య ప్రణాళికాధికారి కె హిమబిందు, నుడా సెక్రటరీ పెంచలరెడ్డి,ప్రణాళికాధికారి ఎం హిమబిందు,అకౌంట్స్ ఆఫీసర్ హేమలత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఈశ్వర్‌రాజు,డిటి దానియేలు,నుడా కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గోపన్న పాలెం (కొత్తపల్లి) విఆర్ఓ మారగాని రామారావు ఉద్యోగ విరమణ



**దెందులూరు మార్చి 1** విధి నిర్వహణలో వీఆర్వో మారగాని రామారావు సేవలు అభినందనీయమని దెందులూరు తాహసిల్దార్ బత్తుల సుమతి. మండల సర్వేయర్ రమణారావు అన్నారు.గోపన్నపాలెం ( కొత్తపల్లి) వీఆర్వో గా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన మారగాని రామారావు ను దెందులూరు తహసిల్దార్ కార్యాలయంలో విఆర్వోలు వీఆర్ఏలు మండల సర్వేలు తాసిల్దార్ ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ చేసిన దెందులూరు మండలం పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు. గోపన్నపాలెం గ్రామ రెవెన్యూ అధికారి మారగాని రామారావు దంపతులను గ్రామ రెవెన్యూ అధికారులు పంచాయతీ కార్యదర్శి పలువురు అధికారులు ఘనంగా మారగాని రామారావు దంపతులను సన్మానించి సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. మిగిలిన శేష జీవితాన్ని ఆరోగ్యంతో కుటుంబ సభ్యులతో గడపాలని పలువురు ఉద్యోగులు ఆకాంక్షించారు

## కొవ్వలి జిల్లా పరిషత్ హైస్కూల్‌కు పూర్వ విద్యార్థులు కంప్యూటర్. జిరాక్స్ మిషన్ బహుకరణ

**దెందులూరు మార్చి ఒకటి** దెందులూరు మండలం కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1968-69 సంవత్సరంలో 10వ తరగతి చదివిన కొవ్వలి హైస్కూల్ పూర్వవిద్యార్థులు తాము చదివిన పాఠశాల అభివృద్ధి సంక్షేమానికి నడుంబిగించారు. కోవాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు ఈరోజున ఒక కంప్యూటర్, కలర్ ప్రింటర్, ఒక బీరువా అందజేయడం జరిగిందని కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శర్మ తెలిపారు. వారికి పాఠశాల తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు






# ఉండ్రాజవరం వద్ద గోదావరి కాలువను

## పరిశీలించిన జిల్లా కలెక్టర్ సెల్వి. డీసీ చైర్మన్ వెలమాటి

- గోదావరి కాలువలో పూడికతీత తీయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి జిల్లా కలెక్టర్ ఆదేశం
- ఒక్క ఎకరాకు కూడా నీరు తగ్గకుండా సాగునీరు అందించేలా చర్యలు తీసుకోండి
- ఇరిగేషన్ అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్





సుబ్రహ్మణ్యేశ్వర రావు. ఇరిగేషన్ ఏఈ సుబ్బు. టిడిపి నేత కసుకుర్తి రామకృష్ణ. మాజీ సర్పంచ్ బూసి రత్నాంజలి ఎప్రాయం పలు శాఖల అధికారులు ఉన్నారు

**దెందులూరు మార్చి 1** రైతులందరికీ వరి పొలాలకు సాగునీరు అందే విధంగా ఆఖరి రైతు వరకు సాగునీరు అందించేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి అన్నారు. శనివారం దెందులూరు మండల పరిధిలోని గుండుగోలను. సింగవరం ఉండ్రాజవరం. గోదావరి కాలవ. వద్ద మల్కాపురం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు మరియు దెందులూరు గోదావరి కాలువ సాగునీటివినియోగదారుల సంఘం (డిసి) చైర్మన్ వెలమాటి రాంబాబు. జిల్లా ఇరిగేషన్ ఎస్ ఇ నాగార్జున రావు. ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్. దెందులూరు తాసిల్దార్ సుమతి లతో కలిసి గోదావరి కాలువలో వస్తున్న సాగునీటిని పరిశీలించారు. గోదావరి కాలువలో పూడికతీత. నాచు తొలగింపు కాంట్రాక్టర్ సక్రమంగా పనులు చేయనందుకు ఆయనపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. రైతులకి సాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైతే మరో రెండు అదనపు మిషన్లు వాడైనా సరే ఆఖరి చివరి రైతు వరకు సాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పనిచేయని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటామని అప్పటివరకు మల్కాపురం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు మరియు దెందులూరు గోదావరి కాలువ డిసి చైర్మన్ వెలమాటి రాంబాబు రైతులకు ఇబ్బంది లేకుండా అవసరమైన పనులు చేయించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే పట్టిసీమ ఎత్తిపోతల పథకం నీరు మరికొన్ని రోజులు వచ్చేలా చర్యలు తీసుకోండి అని రైతులు మాత్రం ఇబ్బంది లేకుండా అధికారులు దగ్గరుండి పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ మరో మారు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పర్వతనేని రంగారావు. ఇరిగేషన్ డియి

## అనుమతుల ప్రకారమే భవన

# నిర్మాణాలు జరిగేలా చర్యలు చేపట్టండి



కమిషనర్ సూర్య తేజ

**నెల్లూరు,మార్చ్ 1,(నవభూమి)::**నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ. ఎం. సూర్య తేజ వారాంతపు సమీక్షలో భాగంగా టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనుమతులకు విరుద్ధంగా నగరంలో నిర్మించిన అన్ని భవనములకు చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు.ఇప్పటికే పలుమార్లు సంబంధిత కార్యదర్శులు,సిబ్బందిని హెచ్చరించడం జరిగిందని,ఇప్పటికీ చార్జిషీట్ దాఖలు పరచని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని సిబ్బందిని కమిషనర్ హెచ్చరించారు.నగరంలో నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం వారి అనుమతుల ప్రకారమే భవనముల నిర్మాణం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, నిర్మాణాలను పిల్లర్ల స్టేజిలోని గుర్తించి అనుమతుల ప్రకారం నిర్మించనిచో వెంటనే నిర్మాణ పనులను నిలుపుదల చేయవలసినదిగా ఆదేశించారు. ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ విడుదల కానిదే నగరపాల సంస్థకు చెందిన కుళాయి కనెక్షన్, డ్రైనేజీ కనెక్షన్లను మంజూరు చేయబడదని నగర ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.సర్టిఫికెట్ లేకుండా నిర్మాణంలో ఏవైనా కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు దృష్టికి వస్తే జరిమానాలు విధించాలని కమిషనర్ ఆదేశించారు.త్వరలో నక్ష సర్వే ద్వారా ప్రతి భవనము యొక్క స్వరూపము, ఉపయోగించు విధానము వివరములు తెలుస్తుందని,సర్వే ద్వారా భవనాల ప్లాన్ అనుమతులు,కమర్షియల్ భవనములకు ట్రేడ్ లైసెన్సుల మంజూరు వివరాలను ఖచ్చితంగా తెలుసుకోవచ్చని తెలిపారు.నిర్మాణంలో ఉన్న భవనానికి సంబంధించి పట్టణ ప్రణాళిక విభాగం వారు మంజూరు చేసిన అనుమతులను నిర్మాణ ప్రదేశంలో కనిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ట్రాఫిక్ కు అడ్డంకిగా రోడ్లపై,వీధులలో ఉన్న నిరుపయోగమైన వాహనాలను ట్రాఫిక్ పోలీసు వారి సహాయముతో వెంటనే తొలగించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యము లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ వై.ఓ. నందన్, సిటీ ప్లానర్ పద్మజ,అసిస్టెంట్ సిటీ ప్లానర్లు వేణు,ప్రకాష్,టౌన్ ప్లానింగ్,బిల్డింగ్ ఓవర్సీస్ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.



## సైన్స్ ఎక్స్‌పోలో అదరగొట్టిన తడికలపూడి శ్రీసాయివిద్యా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు








**దెందులూరు (తడికలపూడి.)1** విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు తడికలపూడి శ్రీ సాయి విద్యా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యాజమాన్యం అనుక్షణం ప్రయత్నిస్తుందని ఆ సంస్థ ఛైర్మన్ బోయపాటి బంగారు బాబు మరియు కరస్పాండెంట్ బోయపాటి లక్ష్మి అన్నారు. సైన్స్ డే సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన 150 రకాల సైన్స్ ఎగ్జిబిషన్ ప్రాజెక్టులను ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలను ఎంఈఓ డి సుబ్బారావు కామవరపుకోట జడ్పిటిసి కడిమి రమేష్ లు సందర్శించారు. ప్రధానంగా సోలార్ సిస్టం తో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. రైతులకు అవసరమైన సోలార్ సిస్టం ద్వారా నీటిని సాగునీటికి వినియోగించే విధానం అద్భుతంగా ఉందని, ఫారెన్ లో ఉపయోగించే ఆటోమేటిక్ కారు నిలుపుదల వంటి ఎన్నో విభిన్నమైన ప్రజాధరణ కలిగిన పరికరాల తయారీలో శ్రీ సాయి విద్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారనే చెప్పుకోవచ్చు. ఈ సందర్భంగా పలువురు సందర్శకులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు చేయవలసిన ఎన్నో వినూత్న ప్రయోగాల సమాహారం తడకలపూడి శ్రీ సాయి విద్యా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు తయారుచేసి ప్రదర్శనగా పెట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల గోకవరం సర్పంచ్ నెక్కలపూడి సురేష్ బాబు, ఆడమిల్లి సర్పంచ్ కేశవరావు, తడకలపూడి ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, మాజీ ప్రెసిడెంట్ సుందరం, తూతా లక్ష్మణరావు మరియు పలువురు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరుఎంపీపీలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు

**ఎర్రగొండపాలెం నవభూమి న్యూస్** ఎరిక్షన్ బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల ఎంపీపీలు యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పుల్లలచెరువు మండల అధ్యక్షుడు కందుల వెంకటయ్య మరియు త్రిపురాంతకం మండల అధ్యక్షుడు గొట్టిముక్కల రిబ్కా ఆమె అనుచరులు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు గారు వారిని పార్టీ కండువా వేసి టీడీపీలోకి ఆహ్వానించారు.



### లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను

# పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

- తాడిపత్రి మండలంలోని యర్రగుంటపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద
- పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- గ్రామ సచివాలయం తనిఖీ.. నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**అనంతపురం, మార్చి 01 : నవభూమి** తాడిపత్రి మండలంలోని యర్రగుంటపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పంపిణీ చేశారు. శనివారం యర్రగుంటపల్లిలో తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డితో కలిసి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారుల బాగోగులు అడిగి తెలుసుకుని పెన్షన్ సక్రమంగా అందిస్తున్నారా అంటూ లబ్ధిదారులతో ఆరా తీశారు. అనంతరం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద లబ్ధిదారురాలు వెంకట లక్ష్మమ్మ ఇంటి వద్ద వ్యక్తిగత ఇంకుడు గుంతకు జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. త్వరగా ఇంకుడు గుంతను పూర్తి చేయాలని సూచించారు. తదనంతరం గ్రామంలో సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ను తనిఖీ చేసి, వర్మీ కంపోస్ట్ తయారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను ప్రతి గ్రామంలో పనిచేసేలా చూడాలన్నారు. ఇక్కడ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్లాత్ మిత్రులకు జీతాలు ఇవ్వాలని, వారికి అవసరమైన జాకెట్, గ్లౌజులు సరిపడా ఇచ్చారా లేదా అనేది నివేదిక అందించాలని డ్వామా పిడిని ఆదేశించారు. ఆ తర్వాత గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం కంప - ఎన్వీవై కింద గ్రామం వద్దనున్న అటవీ శాఖ నర్సరీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడ విత్తనాలు ఎలా తయారు చేస్తారు, ఏ రకమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా కూలీలతో మాట్లాడుతూ జిల్లా కరువు జిల్లా అని, నర్సరీలో ఎక్కువ మొక్కలు నాటాలని, బాగా పనిచేయాలని, కూలీ డబ్బులు సమయానికి అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి అవినీతి ఉండరాదని, పెన్షన్లను పంపిణీ చేసే వారి ప్రవర్తన సానుకూలంగా ఉండాలని, ఈ విషయమై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నామన్నారు. అనంతరం స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ అనంతపురం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ను పరిశీలన చేశామన్నారు. అలాగే ఇంటింటికి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో విస్తృతస్థాయిలో ప్లాంటేషన్ చేపట్టాలని శ్రద్ధ పెట్టడం జరిగిందని, అటవీ శాఖ పరిధిలో ఉపాధి హామీ కింద నర్సరీలను కూడా మంజూరు చేయడం జరిగిందని, నర్సరీలలో పనులు ఎలా జరుగుతున్నాయని తనిఖీ చేసామన్నారు. ఈ ప్రాంతంలో ముఖ్యమైన ఎన్ హెచ్ 544డి ప్రాజెక్టు వస్తోందన్నారు. ఈ జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ పనులు స్వయంగా తాను చూసి జాయింట్ కలెక్టర్ ని క్షేత్రస్థాయిలో పర్యటన చేయాలని చెప్పడం జరిగిందని, అనంతపురం నుండి కడప సరిహద్దు వరకు ఆరు మండలాలలో ఈ రహదారి వస్తోందని, ఆయా మండల తహసిల్దారులు ప్రతి రెవెన్యూ గ్రామంలో పనులు చేపడుతున్నారని, త్వరగా పనులు చేయాలన్నారు. ఈ రహదారి ఏర్పాటుతో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు గంటసేపు ప్రయాణం 40 నిమిషాలకు తగ్గుతుందన్నారు. జాతీయ రహదారి ఏర్పాటు వల్ల తాడిపత్రి నుంచి బెంగళూరు, మద్రాసుకు హార్టికల్చర్ ఉత్పత్తులు, కరివేపాకు తీసుకువెళ్లేందుకు భద్రత ఉంటుందని మరియు సమయానికి వెళ్లగలిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ రహదారిని పూర్తి చేయడంలో అధికారులు కష్టపడి పని చేయాలని, ఇందుకు ఆయా గ్రామస్తులు సహకారం అందించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి మెమెంటో అందించి సర్పంచ్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున, డ్వామా పిడి సలీం భాష, హార్టికల్చర్ డిడి నరసింహారావు, తహసీల్దార్ రజాక్ వలి, ఎంపిడిఓ ఫజిల్ భాష, గ్రామ సర్పంచ్ యుగంధర్, ఈవోఆర్డీ వెంకటేష్, అటవీ అధికారి దీన, ఎపిఓ ఆదినారాయణమ్మ, ఆయా శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా నాగన్న గూడెంలో

# మాదిగ అమరవీరుల దినోత్సవం

**దెందులూరు మార్చి 1 .** నాగన్న గూడెం గ్రామం లో మాదిగ అమరవీరుల దినోత్సవం తనగాల శ్యామ్ బాబు, కన్నూరి కిషోర్, కొండపల్లి రాజేంద్ర ప్రసాద్, ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం నికి ముఖ్య అతిథి గా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉపాధ్యక్షులు తనగాల శేఖర్ మాదిగ, %ఎంజూ%, జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దల తిరుపతి రావు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి మురళి మాదిగ, సీనియర్ %ఎతీజూం% నాయుకులు





కొండపల్లి బుజ్జి మాదిగ, తనగాల వెంకటేశ్వరావు మాదిగ పాల్గున్నారు.ఇరు గ్రామ లలో పెద్దలు, తనగాల వెంకటేశ్వరవు, , చోడిమెళ్ల ఆనంద్ రావు, తనగాల అజారయ్య,పినమాకా గాబ్రియేలు తనగాల మేరమ్మ, జుజువారపు ఎలేశు సొంగ శ్రీను, పూర్నగంటి రాము,కొండపల్లి రాజ్ గోపాల్ తనగాల పవన్, తనగాల కిషోర్ ,మన గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోపన్నపాలెంలో ఘనంగా టిడిపి నియోజకవర్గ నేత ఏనుగు కేబులు శ్రీను జన్మదిన వేడుకలు



**దెందులూరు మార్చి 1** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కాపు సంఘం నియోజకవర్గ నాయకులు. గోపన్నపాలెం గ్రామానికి చెందిన టిడిపి కీలక నేత ఏనుగు కేబుల్ శీను జన్మదిన వేడుకలు దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు. జనసేన నాయకులు మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు టిడిపి జనసేన భాజపా నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఏనుగు కేబుల్ శ్రీను కు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలను గ్రామ టిడిపి అధ్యక్షులు:చింతా సుబ్బారావు మాజీ గ్రామ ఉపసర్పంచ్ మారగని సత్యనారాయణ యూనిట్ ఇంచార్జ్, కొలంటీ భవాని ప్రసాద్ మాజీ ఎంపీటీసీ సభ్యులు. పలువురు టిడిపి జనసేన ఆధ్వర్యంలో ఏనుగు కేబుల్ శ్రీను జన్మదిన వేడుకలు నిర్వహించారు గోపన్నపాలెం సాగునీటి వినగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము. తెలుగు యువత నేత బొర్రా చందు. బజారు గణేషు. పలువురు ఏనుగు కేబుల్ శీనుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్



**యర్రగొండపాలెం** యర్రగొండపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన ఎరిక్షన్ బాబు పెద్దారవీడు మండలం యర్రగొండపాలెం పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ పింఛన్ పంపిణి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఇందిరా నగర్ లో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు స్వయంగా పాల్గొని పింఛన్లను పంపిణి చేశారు. కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వంలో పెంచిన ఎన్టీఆర్ పి ఛన్లను పంపిణి చేశామన్నారు. ఉదయం 10 గంటలకే యర్రగొండపాలెం నియోజకవర్గంలో సచివాలయ సిబ్బందితో కలిసి 90% పింఛన్లను పంపిణీ చేసామన్నారు. వృద్దాప్య, వితంతు పింఛన్ దారులకు ?4వేలు, వికలాంగులకు ?6వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల కూలి రేట్లు పంపు హర్షనియం

### ఇఫ్టు జిల్లా నేత కాకర్ల శ్రీనివాసరావు



**దెందులూరు మార్చి 1** పవర్ సరఫరాల సంస్థలో పనిచేసే హమాలీ కార్మికుల కూలి రేట్లు పెంపు హర్షనీయమని యిఫ్ట్ జిల్లా నేత భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర సభ్యులు కాకర్ల శ్రీనివాసరావు హర్ష%శీ% వ్యక్తం చేశారు. శనివారం దెందులూరు లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరం జనవరి నుంచి పెరిగిన కూలి రేట్లను ఎరియర్స్ రూపంలో చెల్లించనున్నట్లు ప్రభుత్వం జీవో 14న విడుదల చేసిందని కార్మికునిగా కార్మిక సంఘ నేతగా కూలి రేట్లు పెంపు చాలా సంతోషంగా ఉందన్నారు. అందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలని అన్నారు

### పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి

# విచ్చేసిన రాష్ట్రహెూం మంత్రి అనితా

- పల్లెకుటుంబసభ్యులతో ఆనందంగా గడిపిన హెూంమంత్రి





**అనంతపురం మార్చి 01 నవభూమి** అనంతపురం నగర శివారు ప్రాంతంలోని ఆలమూరు రోడ్డు లో ఉన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి రాష్ట్ర హెూంమంత్రి వంగల పూడి అనితా , మడక శిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హాజరయ్యారు. మాజీ మంత్రి నివాసానికి విచ్చేసిన హెూంమంత్రి అనితా కు పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి దంపతులు పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. పల్లె నివాసంలో హెూంమంత్రి అనితాకు తే నీటి విందును ఏర్పాటు చేశారు. అక్కడికి విచ్చేసిన పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి నాయకులను ,మండల కన్వీనర్లు ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హెూంమంత్రి అనితా కు ప్రత్యేకంగా పరిచయం చేశారు. తొలిసారిగా నివాసానికి విచ్చేసిన హెూంమంత్రికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పసుపు ,కుంకుమ ,చీరను బహుకరించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో నూతన పోలీస్ స్టేషన్లు ,పోలీస్ సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హెూంమంత్రి అనితా దృష్టికి తీసుకువచ్చారు. అలాగే పుట్టపర్తి సబ్ డివిజన్ లో ఎస్ఐ లకు వాహనాలు లేవని ,వారికి నూతన వాహనాలు మంజూరు చేయాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గ పోలీస్ సమస్యల పరిష్కారానికి తప్పకుండా న్యాయం చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి హెూం మంత్రి అనితా హామీ ఇచ్చారు. పుట్టపర్తి నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నూతన పోలీస్ స్టేషన్లు మంజూరు చేస్తామని,సిబ్బంది కొరత తీరుస్తామని హెూంమంత్రి తెలిపారు. అనంతరం పల్లె కుటుంబ సభ్యులను అప్యాయంగా పలకరించి వారితో గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కుమారుడు వియాన్, వన్స్ అందించిన చాక్లెట్ గిఫ్ట్ లను హెూంమంత్రి అనితా కు అందజేశారు. ఆ చిన్నారులను హెూంమంత్రి దగ్గరికి తీసుకొని ముద్దాడారు. మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డి నివాసాన్ని చూసి అద్భుతంగా ఉందని ప్రశంసించారు.

### ఎక్కడ తాగునీటి సమస్య వచ్చినా

# 24 గంటలలో పరిష్కరించండి

- ప్రతి పదిహేనురోజులకోసారి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకర్లను క్లీన్ చేయండి
- రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టండి
- మండల అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా అధికారులతో సమీక్ష
- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు,మార్చి 1,(నవభూమి)::**వేసవి సందర్భంగా కోవూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు రాకుండా అప్రమత్తంగా వుండాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అధికారులను ఆదేశించారు.నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని ఆమె నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఎంపిడిఓలు,గ్రామీణ నీటి సరఫరా సంస్థ ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఎక్కడ తాగునీటి సమస్య ఉత్పన్నమైనా 24 గంటలలో సమస్య పరిష్కరించేలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకర్లకు వాటర్ లిఫ్ట్ చేసే మోటార్లు రిపేర్ అయిన పక్షంలో ప్రత్యామ్నాయంగా అదనపు మోటారు అందుబాటులో వుంచుకోవాలని సూచించారు.ఏ గ్రామంలో మోటార్ సమస్య వచ్చినా వెంటనే స్పేర్ మోటారు అక్కడకి చేర్చి తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. అవసరమైతే ప్రజలకు తాగునీటి యిబ్బందులు రాకుండా 14,15వ ఆర్థిక సంఘ నిధులతో పాటు జనరల్ ఫండ్స్ మరియు పంచాయతి ఫండ్స్ వినియోగించాలని కోరారు. సాధారణంగా వేసవిలో విద్యుత్ సరఫరా ఇబ్బందులు వస్తుంటాయని,వీలయితే విద్యుత్ శాఖా అధికారులతో సమన్వయం చేసుకొని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకర్లు ఫిల్ చేసేలా ప్రయత్నించాలన్నారు.మార్చి 2 నుంచి రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు మొదలవుతున్న నేపథ్యంలో మసీదుల వద్ద మెరుగైన పారిశుధ్య నిర్వహణ చర్యలు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని మసీదులకు విపిఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో క్యాన్స్ ద్వారా కూలింగ్ వాటర్ సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓలు,గ్రామీణ నీటి సరఫరా సంస్థ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు,స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యార్థులు పోలీస్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### సీఐ మల్లికార్జునరావు





**మేదరమెట్ల, మార్చి 1 (నవభూమి)** మేదరమెట్ల పోలీస్ స్టేషన్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ పై శనివారం సెయింట్ ఆర్నాల్డ్స్ పాఠశాలలోని విద్యార్థులకు పోలీసుల విధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీఐ మల్లికార్జున రావు పాల్గొని పోలీస్ పరిపాలన విభాగం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు విద్య దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

**అనంతపురం మార్చి 01 నవభూమి** వైసిపి మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి అయిన గోరంట్ల మాధవ్ ఇటీవల విజయవాడ క్రైం పోలీసులు నోటీసులు అంజేయగా కేసు వివయమై ప్రస్తావించకుండా అసందర్భంగా ఉద్దేశపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఉద్దేశిస్తూ రాష్ట్రంలో అంతర్యుద్ధం మొదలవుతుందని, ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని కూల తోయడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ , వారి నాయకులు కుట్రలు పన్నుతున్నారని నిస్సందేహంగా తేటతెల్లమవుతున్నది. కావున సమాజంలో ప్రజల మధ్య వర్గ విభేదాలు, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా శాంతి భద్రతలకు భంగం వాటిల్లే లా మీడియా సమక్షంలో బెదిరించిన వైసిపి మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో శాంతి సౌభ్రాతృత్వాలతో తెలుగు ప్రజలు కలిసి సంతోషంగా జీవనం సాగించేలా పరిస్థితులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని మరియు తెలుగు మహిళలు కంఠదేవి , మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



### గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం

# పకడ్బందీగా అమలు చేయాలి

**అనంతపురం, మార్చి 01 : నవభూమి** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్టిక్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ ( గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం మెరుగైన అమలు కోసం) జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని స్కాన్ సెంటర్లను పకడ్బందీగా తనిఖీ చేయాలన్నారు. అలాగే ఒక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని, గర్భస్థ పిండ లింగం నిర్ధారణ నిషేదిత చట్టము మరియు స్కాన్ సెంటర్లు లేదా డయాగ్నస్టిక్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసినట్లయితే ఈ సమాచారాన్ని ఈ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రజలు తెలియజేయాలని, అటువంటి వారి ఫోన్ నెంబర్లు, చిరునామా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేయాలని ఆదేశించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం జిల్లాలో పకడ్బందీగా అమలు పరిచే విధంగా యంత్రాంగం పలు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఈ చట్టంపై ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను తెలియ పరచాలని, ముఖ్యంగా సోషల్ మీడియాని సంపూర్ణంగా వినియోగించుకోవాలన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఈ చట్టంపై అవగాహన కోసం బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని, చట్టం అతిక్రమిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించినా, లేదా ప్రోత్సహించనా అట్టివారిపై కూడా చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈబి. దేవి, ఆర్డీటీ

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డా. దుర్గేష్, డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్ డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం. సూర్యనారాయణ రెడ్డి, ఐ. అండ్. పీఆర్ డిఐపిఆర్ఓ గురుమూర్తి శెట్టి, డెమో త్యాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి, సంక్షేమానికి

# సమ ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ ఉంది

- పింఛన్ల పంపిణీలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్
- ఎన్డీఏ ప్రభుత్వం రాగానే మొదటి సంతకం పింఛన్ల పెంపు పైనే చేశారు..ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోంది

**అనంతపురం మార్చి 01 నవభూమి** రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తూ 3 లక్షల 22వేల కోట్ల రూపాయలతో బడ్జెట్ ప్రవేశపెట్టారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నియోజకవర్గంలోని రుద్రంపేట పంచాయతీతో పాటు పలు కాలనీల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పింఛన్లు పంపిణీ చేశారు. ఉదయం నుంచి ఆయన స్థానిక టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్ దారులనడిగి వారి స్పందనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం పింఛన్ల పెంపు పైన చేశారన్నారు. పింఛన్లు అందుకుంటున్న వారిలో సంతోషం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఇందులో భాగంగానే బడ్జెట్ కూడా అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఎక్కువ ప్రాధాన్యమించినట్లు దగ్గుపాటి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టీడీపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టీడీపి నాయకులు భక్తవత్సలం నాయుడు, వేలూరు మారుతి



నాయుడు, ఎస్ఎం భాష, కొత్తకోట ఖాసిం, ఈడిగ నాగభూషణం, పెద్దన్న, బోయపాటి బాలప్ప, గోపాల్ గౌడ్, కదిరప్ప, రాయల్ మధు, వెంకటరాముడు, బోయ అంజి, జయరామ్ నాయక్, పోతలయ్య, ఉప్పర ఆది, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, బిసి కార్పొరేషన్ల డైరెక్టర్లు పరమేష్, పి ఎల్ ఎన్ మూర్తి, కొండన్న, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుద్దీన్, ఇస్మాయిల్, ఓంకార్ రెడ్డి, తాటి మధు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి కౌతాళంలో ముస్లింల ఉపవాసాలు-కనిపించిన నెలవంక

**కౌతాళం, మార్చి01(నవభూమి):** ముస్లింలు రంజాన్ మాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తూ ఉపవాస నియమాలు పాటిస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా ఒకే పద్ధతి ఒకే విధమైన ఆరాధనకు నెల రోజులు గడుపుతారు. ఆధ్యాత్మికత మాత్రమే కాకుండా ఈ రంజాన్ మాసం వారిలో నిజాయితీ క్రమశిక్షణ కూడా పాటిస్తారు. కౌతాళం మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ మాసపు నెలవంక శనివారం కనిపించిందని జామియా మసీద్ ముతువల్లి మొహమ్మద్ దానిఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటినుండి మొదటి ఉపవాసం ఉండనున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలంతా పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండగ నెల రోజులపాటు ఖురాన్ పఠనంతో పాటు ఉపవాస దీక్షను తప్పక ఆచరిస్తారన్నారు. తెల్లవారుజాము కంటే ముందే అన్ని పానీయాలు స్వీకరించి సూర్యాస్తమయం వరకు మంచి నీళ్లు సైతం తీసుకోకుండానే ఉపవాస దీక్షను కొనసాగిస్తారన్నారు. ఎటువంటి ఆహారాన్ని తీసుకోకుండా దూరంగా ఉంటారని యుక్త వయసు వచ్చిన ప్రతి ముస్లిం వ్యక్తి ఉపవాసం ఉంటారని తెలిపారు.



## 3న రాప్తాడులో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం

### డివిజన్‌కు సంబంధించి రాప్తాడులోని ఎంపిడిఓ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, మార్చి 01 : నవభూమి** ఈనెల 03వ తేదీన రాప్తాడులో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించి రాప్తాడు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఈనెల 03వ తేదీన సోమవారం ఉదయం 9 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.



నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. రాప్తాడు నియోజకవర్గ ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఇక్కడ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించడం లేదు.

## ముస్లిం సోదర,సోదరీ మణులకు రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు

### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి, అద్దంకి, మార్చి 1(నవభూమి)** రంజాన్ ఎంతో పవిత్ర మాసమని, నెల రోజులు నిష్టగా చేసే ఈ ఉపవాస దీక్షలకు ఎంతో ప్రాధాన్యం ఉందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నియోజకవర్గంలోని ముస్లిం సోదర,సోదరీ మణులకు ఆయన రంజాన్ మాస ప్రారంభదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాసం ఆధ్యాత్మికపరమైనదే కాకుండా, ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుందన్నారు. అసత్యాలకు, దూషణలకు దూరంగా ఉండటం, దయాగుణం, దానగుణం కలిగి ఉండటం సత్ప్రవర్తనకు మార్గాలని, భగవంతుని ఆశీస్సులు తప్పక లభిస్తాయని గొట్టిపాటి అన్నారు. ఇవే లక్షణాలు అలవర్చుకుని జీవితమంతా కొనసాగించేందుకు రంజాన్ స్ఫూర్తినిస్తుందని గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.



## అమరవీలకు సంతాపం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో

**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం గ్రామంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకుమాదిగ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వంగలపూడి నరసింహామూర్తి మాదిగ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు సత్తాల దుర్గారావు మాదిగ ఉందుర్తి సంజీవ్ ఉంద్దుర్తి రాజు మంద దుర్గారావు ఉంద్దుర్తి ఈశ్వరరావు పెదపూడి శ్రీను వంగలపూడి సతీష్ ఉంద్దుర్తి రాజు మహేష్ మరియు తదితరులు పాల్గొని నివాళులర్పించారు



# ఆ కట్టడాలే వేరు పునాదులైనా కాపాడండి

**అమలాపురం మార్చి 1.( నవభూమి ప్రతినిధి)** బ్రిటీష్ పాలనలో కట్టడాలు వారి పాలన పునాదులను గుర్తుచేసేందుకు ఇప్పటికి చెక్కు చెదరకుండా ఈ తరం వారికి చరిత్రగా మిగిలి వున్నాయంటే అతిశయోక్తి కాదు. అటువంటి భవనాలు ఆ కట్టడాలు మనం నిర్మించక పోగా వాటిని పునరుద్ధరించలేని సంరక్షించలేని పరిస్థితుల లో మన నాయకులు అసమర్ధ పాలకులు గా వున్నందుకు సిగ్గుపడాలి. ఏదో ఉద్ధరించేసాం అని చెప్పుకునేవారే తప్ప ప్రభుత్వకార్యాలయాలను కాపాడే నాయకులు కరువయ్యారు. ప్రజా స్వామ్య వ్యవస్థ లొ ప్రజల అవసరాల కన్నా వ్యక్తిగత స్వలాభవం పైనే దృష్టి పెడుతున్నారు. ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డ వారు వారి బందువులు వారి అవసరాలకు తాయిలాలు సమకూర్చే వారికి ఉపయోగ పడతు ధనార్జనే ధ్యేయంగా సంపాదనే లక్ష్యంగా పాలకులుగా సాగిపోతున్నారు. మన వాళ్లు కట్టిన కట్టడాలు తెల్లవారే సరికి కూలిపోతాయి. అందకు వంతెనలు ప్రాజెక్టులు పై ఓవర్లు పాటశాలభవనాలు అపార్ట్మెంట్ లు ఒక్కటేమిటి కూలి పోతున్నా యెన్నో మనకళ్లముందే దర్శనమిస్తున్నాయి. ఏ ప్రభుత్వకార్యాలయానికెళ్లినా మీద పడిపోతాయనే భయం కలుగుతుంది. అంబెద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం రాజోలు అలాగే కొన్ని మండలాల లో పోలీసు స్టేషన్ భవనాలు పి హెచ్చ్ సి భవనాలు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతిగృహాలు గ్రంధాలయాలు కమ్యునిటి భవనాలు ఇంకా ఇలా చెప్పుకుంటూ పోతేచాలా ఉన్నాయి వారి కాలంలో నిర్మించిన సబ్ రిజస్ట్రేషన్ కార్యాలయం 1905 లో నిర్మించారు పునాదులు చెక్కు చెదరక



పోయినా పై భాగం పెంకులు ఊడి క్రింద పడుతున్నాయి . నిత్యం కార్యాలయానికి వచ్చేవారు పని పూర్తయ్యే వరకు చెట్ల కిందే కూర్చొవలసి వస్తుంది. బెంచీలు గాని కుర్చీలు గాని అక్కడలేవు. నిలబడే వుండాలి. వృద్దులు దివ్యాంగులు వస్తే కనీసం వారిని లోపలికి తీసుకు వేళ్లేందుకైనా ట్రై సైకిళ్ళు లేవు. లోపలికెళితే . పైనుంచి పెంకులు పడ తాయనే భయం. వివాహం చేసుకునేందుకు వచ్చే జంటకు కూర్చునేందుకు కూడా కుర్చీలేదు. ఎన్ని ఏళ్లు గడిచినా చెక్కుచెదరని ఈ భవనాన్ని పునరిద్దరించకపోగా కనీసం మరమ్మతులు చేయకపోగా ఇందులోనే కార్యకలాపాలు నిర్వహించడం శోచనీయమని పురజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం శిధిలావస్థలో ఉన్న భవనాలను పునరుద్ధరించి ప్రజల అవసరాలు తీర్చే విధంగా చర్యలు తీసుకో వాలని స్థానికులు కోరుతున్నారు.

# హెూరెత్తిన వాలీబాల్ పోటీలు









**ఉప్పలగుప్తం ( నవభూమి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా గొల్లవిల్లి లో అరిగెల శ్రీ రంగయ్య వాలీ బాల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నాలగు రోజులుగా జరుగుతున్న జాతీయ వాలీబాల్ టోర్నమెంట్స్ చివర రోజు శనివారము హెూరా హెూరిగా జరిగాయి. ప్రేక్షకుల ను తారెత్తించాయి. క్రీడాకారులు బంతిని క్రింద పడకిండా గాలిలోనే పైకి కొట్టడం క్రీడాకారులు ప్రతిభకు ప్రేక్షకుల కరధ్వనులు ఉత్తేజాన్నిచ్చాయి. బొంబాయి జి ఎస్ టి వెర్సస్ సూపర్ స్టార్ జట్ల మద్య పోటీ ఆశక్తి కరంగా జరిగింది. చివర మేచ్ లు అర్ధ రాత్రి వరకు సాగాయి. అదే విధంగా మహిళా జట్టు తెలంగాణా వెర్సస్ ఎ పి మద్య పోటీ ఆశక్తిగా ఉత్కంట భరితంగా కొన గింది. చివర రోజు తిలకించేందుకు టోర్నమెంట్స్ గౌరవ అధ్యక్షులు అమలాపురం ఎం ఎల్ ఏ అయితాబత్తుల అనందరావు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మధు ర్ ముమ్మిడివరం ఎం ఎల్ ఏ దాట్ల సుబ్బరాజు (బుచ్చి బాబు) జ్యోతుల నవీన్ పేరాబత్తుల రాజ శేఖర్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, నామన రాంబాబు తదితరులు పాల్గొన్నారు. వీరందరికి అసోషియేషన్ అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మి నారాయణ అరిగెల నానాజీ గుత్తాల సుబాష్ చంద్రబోస్ మద్దింశెట్టి సురేశ్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ నరేష్, చిక్కం ఉమేష్, గొలకోటి పనింద్ర, పేయ్యల దుర్గారావు, గోలకోటి చిన్న, చిక్కం కాసు,గుర్రాల బుజ్జి,సి ఐ డి ప్రశాంతకుమార్ ఎస్ ఐ చవల రాజేష్ బారి బందోబస్తు తో భద్రతా ఏర్పట్లు చేపట్టారు.

# పెన్షన్లు పంపిణీలో పాల్గొన్న ఆర్డీవో గ్లోరియా

**బాపట్ల - నవ భూమి :** ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీలోని నందిరాజుతోట ఎస్టీ కాలనీలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆర్డీవో పి.గ్లోరియా పాల్గొని పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు,వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రవీణ రాణి,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి

## కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

### తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి, క్లస్టర్-3 ఇన్ ఛార్జి అల్లూరి వెంకటపతి రాజు



**కౌతాళం, మార్చి01(నవభూమి):** కౌతాళంలోని ఎన్టీఆర్ నగర్ లో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బోయ శాంతిమూర్తి కోడలు ఉసేనమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి,క్లస్టర్-3 ఇన్ ఛార్జి అల్లూరి వెంకటపతి రాజు శనివారం బాధిత ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ మీకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఆర్ఎంపీ డాక్టర్ సెల్ అధ్యక్షులు రాజనంద్ , డీలర్ అయ్యప్ప,పంపన్న, గురు, నాగేష్ పాల్గొన్నారు.

# ఈద్ కా చాంద్ ముబారక్



**అనంతపురం మార్చి 01 నవభూమి** రంజాన్ అంటే ఉపవాస దీక్ష మాత్రమే కాదు. మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ. శనివారం సాయంత్రం నెలవంక దర్శనంతో మత సామరస్యానికి, భక్తి భావానికి ప్రఖ్యాతి గాంచిన విశిష్ట ఉపవాసాల మాసం ప్రారంభమైంది. ముస్లిం సోదర సోదరీమణులందరికీ "ఈద్ కా చాంద్ ముబారక్". శుభాకాంక్షలను వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి తెలిపారు.

# అంటువ్యాధుల నుంచి పశు సంపదను కాపాడాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** అంటువ్యాధుల నుంచి పశు సంపదను అధికారులు కాపాడాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద టీకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభ సూచికగా గోడపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు.శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై సంబంధితశాఖల అధికారులకు సూచనలు చేశారు.పశు సంపదను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పశువైద్యాధికారులపై ఉందని కలెక్టర్ చెప్పారు.ఈనెల ఒకటి నుంచి 30వ తేదీ వరకు వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగానే పశువులకు వేస్తామన్నారు.గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు,బ్రాసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను పశువులకు వేస్తామన్నారు.పశు సంపద సంరక్షణకు పశుపోషకులు సహకరించాలన్నారు.ప్రభుత్వం ద్వారా ఉచితంగా వస్తున్న టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు








**బాపట్ల - నవభూమి :** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.బాపట్లలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్థానిక బాపట్ల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రానికి ఆయన చేరుకుని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.పరీక్ష కేంద్రంలోని వివిధ గదులలో కలియ తిరిగారు.ఆ కేంద్రంలో 357 మంది విద్యార్థులను కేటాయించగా,హాజరు,గైర్హాజర్ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.349 మంది విద్యార్థులు హాజరుకాగా, 8 మంది గైర్హాజరైనట్లు ప్రధాన ఆచార్యులు ఆయన దృష్టికి తెచ్చారు.జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా 10,357 విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరుకావాల్సి ఉందన్నారు.36 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరిగాయన్నారు.తొమ్మిది వేల 927 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని కలెక్టర్ చెప్పారు.మిగిలిన 430 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని,ప్రశాంత వాతావరణంలో తొలిరోజు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగాయన్నారు.ఇంటర్మీడియట్ పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఆయన వెంట ఆర్డిఓ పి.గ్లోరియా,తహసిల్దార్ సలీమా,కళాశాల ప్రధానాచార్యులు జి.కోటేశ్వరరావు,సిఎస్‌టి.భవాని తదితరులు ఉన్నారు.

# మాదిగ అమరవీరుల దినోత్సవం

- జోహార్ మాదిగ అమరవీరులకు జోహార్
- ఎమ్మార్పీఎస్ అద్దంకి ఇంచార్జ్ తేల శ్రీనివాసరావు





**అద్దంకి, మార్చి 1(నవభూమి)** మార్చి 01" మాదిగ అమరవీరుల దినోత్సవం"సందర్భంగా స్థానిక అద్దంకి అంబేద్కర్ భవన్ నందు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఇతర అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇన్చార్జి తేల శ్రీనివాసరావు మాట్లాడుతూ 'మాన్య మంద కృష్ణ మాదిగ అన్న మాటే శిరోధార్యంగా, ఎస్సీ వర్గీకరణనే లక్ష్యంగా వారి ప్రాణాలు ప్రమాదంలో పడతాయని తెలిసి కూడా జాతి ఆకాంక్ష అయిన ఎస్సి వర్గీకరణ సాధించడం కోసం అమరవీరులు ప్రాణత్యాగం చేసి మాదిగ జాతి మనసులలో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పడం జరిగింది. అలాగే అద్దంకి నియోజవర్గ ఎంఆర్పిఎస్ మరో ఇన్చార్జి పూనూరి రమేష్ మాట్లాడుతూ ఏ లక్ష్యం కోసం అయితే అమరవీరులు అసువులు బాసారో, ఏ కలను అయితే నెరవేరాలని కోరుకున్నారో,ఆ కలను నేడు నూటికి నూరు శాతం సాకారం చేయడం కోసం పద్మశ్రీ మంద క్రిష్ణన్న మాదిగ అలుపెరుగక పోరాటం చేస్తున్నాడని, వారి మరణం వర్గీకరణ సాధించాలనే కసిని జాతి మొత్తం రగిలించిందని..మీ త్యాగల పోరాట పటిమే మా అందరికి ఆదర్శమని వారి సేవలను గూర్చి కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు సీనియర్ నాయకులు నరేంద్ర మాట్లాడుతూ మాదిగ అమరవీరులను స్మరించుకోవడం నేటి జాతి బిడ్డలుగా మన అందరి సామాజిక బాధ్యతని,భవిష్యత్తులో వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గం లోని పలు ప్రాంతాల ఎమ్మార్పీఎస్ నాయకులు అద్దంకి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చక్రవర్తి మాదిగ అద్దంకి పట్టణ అధ్యక్షులు అంతోని మరో పట్టణ అధ్యక్షులు బుల్లియ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద ఆమోసు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై సమగ్ర కార్యాచరణ

**మాడుగుల మార్చి 1 నవభూమి** : మండలం లోని ఒక గ్రామం లో నూరు శాతం ప్రకృతి వ్యవసాయం విధానాలు అవలంభించేందుకు శనివారం మాడుగుల వెలుగు కార్యాలయం లో వ్యవసాయం ప్రకృతి వ్యవసాయం వెలుగు సిబ్బందితో సమావేశం నిర్వహించి కార్యాచరణ రూపొందించారు. వ్యవసాయ అధికారి ఆధ్వర్యం లో ఈ సమావేశం నిర్వహించి , అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించారు.అలాగే ఆ గ్రామానికి సంబందించిన ముఖ్య వనరుల గురించి చర్చించారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అనంతపురంలో ఘనంగా

# ఎస్‌సీటీ ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్

◆ ముఖ్యఅతిథులుగా రాష్ట్ర హెూంశాఖామంత్రి,రాష్ట్ర డిజిపిలు

**అనంతపురం బ్యూరో మార్చి 01 నవభూమి** అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 394 ఎస్ సి టి ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెూంశాఖా మంత్రి వంగలపూడి అనిత గారు, రాష్ట్ర డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్తా ముఖ్య అతిథులుగా పాల్గొని ఎస్సైలకు దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర హెూంశాఖామాత్యుల ప్రసంగం :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో... డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్త గారి సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తన మెరుగైన పనితీరుతో ప్రజలను ఆకట్టుకుంటోంది. నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణ మొదలుకొని అనేక కఠిన సవాళ్లను ఎదుర్కొని ప్రజలకు మెరుగైన సేవలను అందించడంలో పోలీస్ శాఖ కృషి ఎనలేనిది. అందుకు ముందుగా డిజిపి గారిని మరియు పోలీస్ శాఖను మనస్పూర్తిగా అభినందిస్తున్నాను. అంతటి గొప్ప శాఖకు నేను హెూం మంత్రిగా ఉన్నందుకు గర్వపడుతూ, ఇంతటి అద్భుతమయిన అవకాశాన్ని నన్ను నమ్మి ఇచ్చిన ముఖ్యమంత్రి గారికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.ఈరోజు 394 మంది సబ్-ఇన్ స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పెరేడ్ కు ముఖ్య అతిథిగా హాజరైనందుకు చాలా సంతోషంగా ఉంది. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరబోతున్న నూతన సబ్-ఇన్ స్పెక్టర్లందరికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.ఈరోజు మీ జీవితంలో ఒక ముఖ్యమైన రోజు. పోలీస్ శాఖలో కీలకమయిన అధికారాలు, భాద్యతలు కలిగిన సబ్-ఇన్ స్పెక్టర్లుగా మీరు ప్రవేశిస్తున్నారు. పోలీసు ఉద్యోగం మిగతా ఉద్యోగాల వంటిది కాదు. ఇందులో మీరు 24 గంటలు, వారానికి 7 రోజులు విధులలో ఉంటారు. మీకు కావలిసిన గుణాలు నిజాయితీ, నిష్పక్షపాతం, బాధితులపట్ల సానుభూతి, విధిపట్ల నిబద్దత. గౌరవప్రదమైన ఈ ఉద్యోగంలో మీరు సమాజాన్ని సుస్థిరంగా ఉంచి శాంతిభద్రతలు కాపాడే కీలక బాధ్యతలు కలిగి ఉంటారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించి, నేరాలను కట్టుదిట్టంగా అరికట్టడానికి, అలాగే చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయడానికి మీరు సమర్ధవంతంగా పనిచేయాల్సిన ఆవశ్యకత వుంది.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, బాధితులకు న్యాయం చేయడం ద్వారానే వారికి భరోసా కలుగుతుంది. అప్పుడే మీరు మీ వృత్తికి న్యాయం చేసినవారవుతారనే విషయం గుర్తు పెట్టుకోవాలి. ఈ ఉద్యోగం మీరు అహర్నిశలు ఎంతో శ్రమించి, పగలు రేయి కష్టపడి సాధించారు. ఈ డ్యూటీని నిజాయితీగా, సమర్ధవంతంగా నిర్వర్తించడంతోపాటు ప్రజలకు నిష్పక్షపాతంతో కూడిన సేవలను అందించాలి. నూతనంగా సబ్- ఇన్ స్పెక్టర్లుగా శిక్షణ పూర్తిచేసుకున్న మీలో 97 మహిళా సబ్- ఇన్ స్పెక్టర్లు ఉండటం సంతోషంగా వుంది. మరి ఈ క్రమంలో రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో మహిళలపై దాడులకు తెగపడుతున్న సంఘటనలు చూస్తున్నాం. మహిళలు, చిన్నారులపై ఏ చిన్న నేరం జరగకుండా వారిని కాపాడే బాధ్యత మనందరిపైనా ఉంది.నేడు దేశం ఎంతగానో మారుతుంది. అంతే వేగంగా నేరాలు కూడా సరికొత్త దారుల్లో, ఊహకందని రీతుల్లో ప్రజలను కబళిస్తున్నాయి. అందుకు ధీటుగా మన ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, నేరాలను నియంత్రిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందిస్తుంది. నేరాలను అరికట్టడంలో మరియు చట్టాన్ని అమలు చేయడంలో చాలా ప్రగతి సాధించింది మన పోలీస్ శాఖ. దేశంలోనే ఏపీ పోలీసులకు ఒక ప్రత్యేకత ఉంది. నేడు రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా నేర రహిత సమాజస్థాపన కోసం మన ప్రభుత్వం పని చేస్తుంది. ఇందులో రాజీ ప్రసక్తే లేదు. నేర రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించాల్సిన గురుతర భాద్యత ప్రధానంగా పోలీసు శాఖ పై వుంది.పోలీసులుగా మీరు ప్రజలకు మరియు సమాజానికి సేవలందించడానికి అన్ని విషయాల మీద అవగాహన కలిగి వుండాలి. టెక్నాలజీలో ఎప్పటికప్పుడు మెరుగుపడుతుండాలి. దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వాడి సైబర్ నేరాలు అరికట్టేలా కృషిచేయాలి. సైబర్ ల్యాబులను మరింత బలోపేతం చేయడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలి.రాష్ట్రం లో ఒక ప్రధాన సమస్య గంజాయి. గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం. గంజాయి, డ్రగ్స్ పై సదస్సులు పెట్టి ప్రజల్లో అవగాహన తీసుకురావాలి. ఈ గంజాయి నిర్మూలనకు యాంటి నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి మన రాష్ట్రమును పూర్తిగా గంజాయి మరియు డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేయడమే ద్యేయంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది. విధుల నిర్వహణలో నిజాయితీతో కూడిన ఉన్నత ప్రమాణాలు పాటించి, గ్రామీణుల సమస్యలపై లోతైన



అవగాహన పెంచుకోవాలిసిన అవసరం వుంది.పోలీసు వ్యవస్థలో సిబ్బంది కొరతను దృష్టిలో పెట్టుకొని న్యాయపరమైన సమస్యల వలన ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసి 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేస్తాము. పోలీసు వ్యవస్థలో అన్ని స్థాయిలలోని సిబ్బందికి సకాలములో పదోన్నతులు ఇవ్వడం ద్వారా వారిలో నూతన ఉత్తేజాన్ని నింపి ఆత్మవిశ్వాసముతో పనిచేసే వాతావరణాన్ని కల్పించి పోలీసు వ్యవస్థ ప్రతిష్టను పెంపొందించుటకు కృషి చేస్తున్నాము.దేశంలోనే మునుపెన్నడూ లేని విధంగా బ్యాంకు ఖాతాల ద్వారా పోలీసు సిబ్బందికి ఉచిత ప్రమాద భీమా ఒక కోటి రూపాయలు, హెూంగార్డులకు రూ. 30 లక్షలు, మానిటరీ ప్రయోజనం కల్పించారు. పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల మెరుగైన ఆరోగ్యం కోసం హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నాం.నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మన ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసం రాష్ట్రంలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది అందరూ ఇదే లక్ష్యంతో పనిచేసి రాష్ట్రానికి మంచి పేరు తీసుకు వచ్చేందుకు కృషి చేయాలి. పోలీసుశాఖకు ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం అందిస్తాం. ప్రతీ పోలీసు అధికారి, చట్టాల మీద సమగ్ర అవగాహన కలిగి ఉండి శాంతి భద్రతల అమలులో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రజలకు నిరంతర రక్షణ అందించాలి. మన రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ మరియు బలహీన వర్గాల సంక్షేమం కోసం పెద్దపీట వేసింది. మీరు ఈ వర్గాలకు అండగా ఉంటూ వారి హక్కుల పరిరక్షణకు ప్రత్యేకంగా కృషి చేయాలి. అనునిత్యం ప్రజలతో మమేకమై జవాబుదారీతనంతో మీరు విధులు నిర్వర్తించాలి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త క్రిమినల్ చట్టాలు సమాజములోని మార్పులకు అనుగుణంగా మార్చబడ్డాయి. ఈ చట్టాలు ప్రజలకు న్యాయాన్ని అందించడములో, ప్రజల భద్రతను పెంపొందించడములో మరియు చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయడంలో ప్రయోజనకరంగా ఉన్నాయి. ఈ కొత్త క్రిమినల్ చట్టాల పట్ల మీరు సంపూర్ణ పరిజ్ఞానం, అవగాహన కలిగి ఉండాలి.పోలీసు సంక్షేమములో భాగంగా రాష్ట్ర పోలీసు శాఖలో పనిచేయుచున్న ప్రతి ఉద్యోగికి, శాఖపరంగా వారికి రావాలిసిన ఆర్ధిక ప్రయోజనాలను సకాలములో అందేటట్లు మన ప్రభుత్వం కృషి చేస్తుంది.రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ప్రసంగం :ఈరోజు మీకు మరుపు రానిది. పాసింగ్ అవుట్ పరేడ్ అనేది ముఖ్యమైన ఘట్టం. శిక్షణ పూర్తీ చేసుకుని సమాజంలోకి అడుగిడుతున్నారు. ఈరోజు ప్రతిజ్ఞ చేసిన విషయాలలో నిష్పక్షపాతంగా, నిర్భయంగా మరియు రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తామని ప్రమాణం చేశారు. ఈరోజు నుండీ పదవీ విరమణ పొందే వరకు ఈ ప్రతిజ్ఞలోని అంశాలను మరువకూడదు. మానవ హక్కులను కాపాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలకు అనుగుణంగా పని చేయడాన్ని ఎప్పుడు మరువకూడదు. చట్టపరంగా పని చేయాలి. పోలీసు సేవలు అవసరమైన వారి పట్ల మరింత సానుభూతితో ఉండాలి. మారుతున్న నేరాలకు అనుగుణంగా మనము అప్ డేట్ అయ్యి వాటిని ఛేదించాలి. ప్రస్తుతం సైబర్ నేరాలు విస్తృతమయ్యాయి. ఈ నేరాలకు కారణాలేవైనా కట్టడి కోసం ప్రతీ జిల్లాలోను సైబర్ స్టేషన్ ఏర్పాటుకు కృషి జరుగుతోంది. మహిళలు, చిన్నారులు, అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నాము. సైంటిఫిక్ ఎయిడ్స్ లను వినియోగించి కేసుల దర్యాప్తుల్లో నాణ్యతను పెంచి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేస్తున్నాము. ముఖ్యంగా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండటం, చివరి వరకు నిజాయితీగా, అంకితభావంతో పారదర్శకంగా విధులు నిర్వర్తించడం ప్రతీ పోలీసుకు ముఖ్యం. శాంతిభద్రతలను కాపాడుకోవడం ద్వారా మన రాష్ట్ర అభివృద్ధికి మనం తోడ్పడతామని విశ్వసిస్తున్నాను.ఈ ప్రభుత్వం ఏర్పాటైన రోజు నుండే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చింది. ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సెల్ సిస్టం అమలు చేస్తోంది. మంచి స్పందన లభిస్తోంది. 52 శాతం మంది మహిళలు పిటీషనర్లుగా వస్తున్నారంటే పోలీసుశాఖ, ప్రభుత్వంపై విశ్వాసం పెరిగినట్లేనని







అవగతమవుతోంది.డ్రోన్ టెక్నాలజీ - ఆడియో-మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం ద్వారా ఏజెన్సీ ప్రాంతాలలో గంజాయి సాగుతో సహా వివిధ నేరాలపై నిఘా మరియు ట్రాఫిక్‌ను ప్రత్యక్షంగా పర్యవేక్షించడానికి డ్రోన్‌లను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. పోలీసింగ్ సామర్థ్యాన్ని మరియు ప్రభావాన్ని మెరుగుపరచడానికి లైవ్ ఫింగర్ ప్రింట్ స్కానర్లు, బాడీ-వోర్న్ కెమెరాలు, డిజిటల్ మొబైల్ రేడియో రిపీటర్లు మ్యాన్‌ప్యాక్‌లను మోహరిస్తున్నారు.ఈనేపథ్యంలో ప్రజలు, పోలీసు శాఖ, ప్రభుత్వం మీపై చాలా నమ్మకం ఉంచారు. అందరూ వారి అంచనాలకు అనుగుణంగా పనిచేయడానికి కృషి చేయాలి, అంకితభావం మరియు జవాబుదారీతనంతో పనిచేయాలి.

## పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

### అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్





**నవభూమి - నవభూమి :** పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ బాపట్ల పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు.విధులలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు సూచించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 1వ తేదీ శనివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి అన్నారు.జిల్లాలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఏటువంటి అవాంఛనీయ ఘటనలో చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.మాల్ ప్రాక్టీస్‌కి ఆస్కారం లేకుండా ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రాలలోకి పంపడం జరిగిందన్నారు.సెల్ ఫోన్లు,స్మార్ట్ వాచ్‌లు,ఇతర నిషేధిత ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమన్నారు.పరీక్షా కేంద్రాలకు చుట్టుపక్కల ఉండే జిరాక్స్,ఇంటర్నెట్ సెంటర్‌లను పరీక్షలు జరిగే సమయంలో మూసివేయడం జరిగిందన్నారు.పోలీస్ శాఖ ఆదేశాలను అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న సినిమానటి రిజ్వానజబర్దస్త్ కమెడియన్ శాంతి కుమార్

**మాడుగుల మార్చి 1 నవభూమి :** ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని ప్రముఖ సినిమా నటి (గీతా ఎల్ ఎల్ బి) టీవీ సీరియల్ నటి రిజ్వాన మరియు జబర్దస్త్ కమెడియన్ శాంతి కుమార్ కలిసి శనివారం అమ్మవారిని దర్శించు కున్నారు.ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు శ్రీనాథు మధు , ఉపాధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు , అనకాపల్లి జిల్లా లాఫింగ్ క్లబ్ జిల్లా ప్రెసిడెంట్ బినా తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

**బాపట్ల - నవభూమి :** వేసవికాలం దృష్ట్యా జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్,ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టరేట్లో అన్ని మండల స్థాయి ఇంజనీరింగ్ అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు.త్రాగునీటి సమస్య వలన జిల్లాలో ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కృష్ణ కెనాల్ నుండి మార్చి 7వ తేదీ వరకు నీటి సరఫరా ఉంటుందన్నారు.అదేవిధంగా నాగార్జునసాగర్ కెనాల్ నుండి మార్చి 15వ తేదీ వరకు నీరు విడుదల అవుతుందని ఆయన తెలిపారు.వేసవికాలంలో నీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.జిల్లాలో ఉన్నటువంటి అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను ఈనెల 7వ తేదీ నాటికి నీటితో నింపి నిండుకుండలా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు.ఈనెల 7వ తేదీన సాయంత్రం నాటికి ట్యాంకుల యొక్క నీటి సామర్థ్యం, నీటితో నింపిన లెక్కలను నివేదిక రూపంలో అందజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాలలోని ట్యాంకుల వివరాలను ఎస్ఇఆర్ డబ్ల్యూఎస్,పట్టణ ప్రాంతంలోని ట్యాంకుల వివరాలను బాపట్ల మున్సిపల్ కమిషనర్ నివేదికలు తయారు చేయాలని ఆయన ఆదేశించారు. ట్యాంకులలో నీటి నిల్వలు తగ్గితే ఎప్పటికప్పుడు వాటిని నీటితో నింపాలని ఆయన సూచించారు.అన్ని ట్యాంకులలో 100శాతం నీరు నిల్వ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.నీటి సరఫరాలో పైపుల లీకేజీలు పర్యవేక్షించి వాటిని సరిచేయాలన్నారు.ఎక్కడా కూడా నీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు.ఎప్పటికప్పుడు నీటి సాంద్రత, క్లోరినేషన్ పరీక్షించుకోవాలన్నారు.జిల్లాలో నీటిని తరలించుటకు కావలసిన నీటి ట్యాంకులు విషయంలో ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో ఎక్కడా


జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

కూడా నీటి సమస్య రాకుండా చూడాలన్నారు.జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా నీటి సమస్య ఏర్పడినట్లు తెలిసిన యెడల వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు.ఆర్డబ్ల్యూఎస్ అధికారులు,ఇరిగేషన్ అధికారులు కలిసి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎప్పటికప్పుడు నీటి సరఫరా వివరాలు తెలుసుకొని వాటిని సరి చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు,బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి,వీక్షణ సమావేశం ద్వారా రేపల్లె,చీరాల మున్సిపల్ కమిషనర్లు,అన్ని మండల ఆర్డబ్ల్యూఎస్,ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,డిప్యూటీ ఇంజనీర్లు,అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# సృష్టికి ఆధారం మహిళ:అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్



**బాపట్ల - నవభూమి :** సృష్టికి ఆధారం మహిళ,మహిళగా పుట్టినందుకు గర్వపడాలని అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ విద్యార్థినిలకు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా పోలీస్ అధికారులు ఈ నెల 1వ తేది నుండి 8వ తేది వరకు మహిళ సాధికారిక వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నారు.అందులో భాగంగా బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు శనివారం స్థానిక కాపు కల్యాణ మండపంలో రక్తదాన,వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్ హాజరయ్యారు.రక్త దానం చేసిన వారిని అభినందించి పళ్ళు,పళ్లరసం అందజేశారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ 1908లో న్యూయార్క్ నగర వీధుల్లో తమ హక్కులు,సమానత్వం సాధన కోసం సుమారు 18 వేల మంది మహిళా కార్మికులు నిర్వహించిన వీరోచిత పోరాటానికి గుర్తుగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగ జరుపుకుంటామన్నారు.1909లో అమెరికాలో తొలిసారిగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారని తెలిపారు.1975 న ఐరాస మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని లింగ వివక్షతకు తావులేకుండా లింగ సమానత్వాన్ని ప్రోత్సహించే ప్రచారాలను,మహిళా సాధికారతకు సంబంధించిన కార్యక్రమాలను మార్చి 1 నుండి మార్చి 08వ తేది వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నామ న్నారు.మహిళ లేకుండా సృష్టి లేదన్నారు.మహిళగా పుట్టినందుకు గర్వపడాలని విద్యార్థునిలకు,మహిళలకు తెలిపారు.ప్రతి ఒక్క మహిళ చదువుకోవాలని సూచించారు.చదువు వల్ల విజ్ఞానం పెంపొందుతుందన్నారు.విద్యార్దినిలు తమ తల్లి దండ్రులను గౌరవించాలని,వారి సూచనలను పాటిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.మహిళలకు రక్షణ కల్పించేందుకు,వారి సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం విస్తృతమైన చర్యలను తీసుకుంటుందన్నారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో మహిళల ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రత్యేకంగా ఉమెన్ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దీనిలో మహిళా పోలీస్ అధికారి ఉంటారని వారికి మహిళలు స్వయంగా వెళ్లి ఫిర్యాదు అందజేసి వారి సమస్యలను స్వేచ్ఛగా తెలుపవచ్చున్నారు.వారు ఆ సమస్యను సంబంధిత ఉన్నత అధికారులకు తెలియపరచి చట్టపరిధిలో బాధిత మహిళకు న్యాయం చెయ్యడం జరుగుతుందన్నారు.పోలీస్ స్టేషన్లకు వచ్చి తమ సమస్యలను చెప్పుకోవడానికి అవమానంగా భావించే మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖకు చెందిన మహిళా అధికారులు,పోలీస్,వైద్య,న్యాయ శాఖలకు సంబందించిన మహిళా అధికారులు ఉంటారన్నారు.వారు సమస్యను విని ఆ సమస్య ఏ శాఖ పరిధిలోకి వస్తుందో ఆ శాఖ అధికారులను సంప్రదించి చట్ట పరిధిలో సమస్య పరిష్కరిస్తారని తెలిపారు.మహిళలకు ఏదైనా సమస్య వస్తే వారికి అండగా ఉంటూ ఆశ్రయం కల్పించడం కూడా జరుగుతుందన్నారు.సఖి వన్ స్టాప్ సెంటర్ హెల్ప్ లైన్ నెంబర్ 181కు కాల్ చేసి వారి సహాయాన్ని పొందవచ్చునన్నారు.బాపట్ల పట్టణంలో ఉప్పరపాలెం గేట్ సమీపంలో సఖి వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు.మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు,ఏఆర్ డిఎస్పీ విజయ సారధి,బాపట్లటౌన్,రూరల్,రూరల్ సర్కిల్ సీఐలు రాంబాబు,శ్రీనివాసరావు,హరికృష్ణలు ఆర్.ఐ మౌలుద్దీన్, ఏఆర్ ఎస్ఐ శ్రావ్య,డాక్టర్ త్రివేణి,డాక్టర్ మౌనిక,సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఉషా రాణి,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బిఎస్ నారాయణ బట్టు ఇతర శాఖల అధికారులు,సిబ్బంది,పాఠశాల,కళాశాలల విద్యార్థినిలు పాల్గొన్నారు.





## కొత్తపేట స్టేషన్లో పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం



**కొత్తపేట, నవభూమి:**మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట పోలీస్ స్టేషన్లో శనివారం పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ కృష్ణారావు డిఎస్పి మురళీమోహన్ సిఐ విద్యాసాగర్ ఆదేశాల మేరకు ఎస్సై జి. సురేంద్ర కొత్తపేట వి కె వి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులకు పోలీసు విధులు, చట్టాలు, పోలీస్ స్టేషన్ ఆవరణలోని విభాగాలను గురించి వివరించారు.

## మాడుగులలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు



**మాడుగుల మార్చి 1 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభ మయ్యాయి.మార్చి 1న ప్రారంభ మయ్యి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తారు.మొదటి రోజు తెలుగు , హిందీ , సంస్కృతం పరీక్షలతో పాటు వృత్తి విద్యా జిఎస్పీ పరీక్ష కూడా నిర్వహించారు.500 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 36 మంది విద్యార్ధులు పరీక్షకు హాజరు కాలేదు.పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంచారు.అలాగే విద్యార్థుల సౌకర్యార్థం ప్రథమ చికిత్స కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు.

## గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే దాడులు





**బాపట్ల - నవభూమి :** గత నెల 27 న జరిగిన గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటమి భయంతో దొంగ ఓట్లు వేయించి ఎన్నికల్లో అడ్డదారిలో గెలవాలనే ప్రయత్నాలను అడ్డుకున్న పిడిఎఫ్ మద్దతుదారుడ్కెన ఎస్.అనిల్ కుమార్‌పై దాడి చేసిన పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావును అరెస్టు చేయాలని కోరుతూ రాజకీయ,ప్రజా సంఘాల నాయకులతో కలిసి శనివారం పట్టణ సిఐ రాంబాబుకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య వినతిపత్రం అందజేశారు.అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద రాజకీయపక్షాలు,ప్రజా సంఘాల నాయకులతో కలిసి గంగయ్య విలేకరులతో మాట్లాడారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లను అడ్డుకొని రిగ్గింగ్‌కు పాల్పడుతున్న టిడిపి నాయకులను ప్రతిఘటించిన పిడిఎఫ్ కార్యకర్త ఎస్.అనిల్‌కుమార్‌పై తీవ్రమైన దాడి చేసిన టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావును అరెస్టు చేయాలని గత నెల 27న ఎన్నికలు జరిగిన రోజే పట్టణ పోలీసులు ఫిర్యాదు చేయడం చేసామని పేర్కొన్నారు.ఇది నాన్ కాగన్జైజ్ బుల్ నేరం (జరిగిన సంఘటన గుర్తించడానికి సరిపడా సమాచారం లేకపోవడంతో) కేసు నమోదు చేయలేకపోతున్నామని సిఐ రాంబాబు చెబుతున్నారన్నారన్నారు. టిడిపి నాయకులు 144వ సెక్షన్ ఉల్లంఘించవచ్చు,నేరుగా పిడిఎఫ్ కార్యకర్తపై దాడి చేయవచ్చు,సిఐ సమక్షంలోనే ఆ విధమైన దాడి జరిగితే అది నేరం కాదని స్వయంగా సిఐ రాంబాబు అది పరిగణలోకి తీసుకోవలసిన నేరం కాదని దీనిపై ఆలోచిస్తామనే పద్ధతిలో మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగి సిఐ రాంబాబు మాట్లాడుతున్నారన్నారు.పోలింగ్ రోజు గుంపులను చెదరగొట్టడానికి గాని,144 సెక్షన్ అమలు చేసి శాంతి భద్రతల్ని కాపాడటం,దొంగ ఓట్లు వేసే వారిని నిలువరించి ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు సిఐ చేపట్టలేదన్నారు.దాడి జరిగాక ఈ పద్ధతిలో మాట్లాడటం చాలా దుర్మార్గం అన్నారు.అనిల్ కుమార్‌పై దాడి చేసిన గొలపల శ్రీనివాసరావు పై కేసు నమోదు చేయాలని రాజకీయ,ప్రజా సంఘాల నాయకులతో సిఐని కలిసి సందర్భంలో తన వైఖరి వివరించిన పద్ధతిని,ఆయన ఆలోచనలను విరమించుకోవాలన్నారు. అనిల్‌కుమార్‌పై దాడి చేసిన శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి అరెస్టు చేయకపోతే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని తీవ్రమైన ఆందోళన చేపట్టాల్సి వస్తుందని గంగయ్య హెచ్చరించారు.వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి నాయకులు మేకల ప్రసాద్,బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు,బీఎస్పీ నాయకులు గడ్డం ఏలియా,జై భీమ్ పార్టీ నాయకులు పర్రె కోటయ్య,బీఎస్పీ పార్టీ నియోజకవర్గ నాయకులు గుదె రాజారావు,కొచ్చర్ల వినయ్‌రాజు,సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్,వృత్తిదారుల సంఘం నాయకులు కొండయ్య,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నూతనపాటి కోటేశ్వరరావు,వై.భాస్కరరావు,కే. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ సైనిక్ వెల్ఫేర్ విభాగానికి కేంద్ర ప్రభుత్వం నుంచి

# ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ కార్డు అవార్డు

◆ **మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు**

**బాపట్ల - నవభూమి :** ఆంధ్రప్రదేశ్ సైనిక్ వెల్ఫేర్ విభాగానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతిష్ఠాత్మక స్కోచ్ గోల్డ్ కార్డు అవార్డు రావటం అభినందనీమని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు.భారతదేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల సైనిక సంక్షేమ బోర్డుల కన్నా మెరుగ్గా పని చేస్తూ, రాష్ట్రంలోని మాజీ సైనికులకు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు ఉత్తమమైన సేవలు అందిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ విభాగానికి భారత దేశ కేంద్ర ప్రభుత్వం వారిచే ప్రతిష్ఠాత్మకంగా ఇవ్వబడే స్కాచ్ గోల్డ్ కార్డు అవార్డు రావటం రాష్ట్రంలోని మాజీ సైనికులు అందరికీ గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ విభాగం చరిత్రలో ఇంతటి గొప్ప అవార్డును పొందడం ఇదే ప్రథమం అన్నారు. రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ విభాగానికి సిబ్బంది కొరత ఉన్నప్పటికీ, రాష్ట్రంలోని ప్రతి మాజీ సైనికునికి ప్రతి మాజీ సైనికుని కుటుంబ సభ్యులకు వీలైనంత సంక్షేమం అందే విధంగా చూడాలి అని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వటమే కాకుండా స్వయంగా తాను కూడా మాజీ సైనికుల తో మమేకమౌతూ, మాజీ సైనికుల సమస్యల పరిష్కారమై విడతల వారీగా జిల్లాలలో కూడా పర్యటిస్తూ క్రమశిక్షణ కు మారుపేరుగా సరైన పద్ధతిలో తన ఉద్యోగ బాధ్యతలను నిర్వహించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి వెంకట రెడ్డి లాంటి సిన్సియర్ అధికారి పని తీరు వల్లనే స్కోచ్ గోల్డ్ కార్డు వచ్చింది అనటంలో సందేహమే లేదన్నారు. వీర మాతలకు, వీర నారీ మణులకు ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న ఇళ్ళ స్థలాలు ఇప్పించే విషయంలో బ్రిగేడియర్ వి వెంకట రెడ్డి అన్ని జిల్లాల సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ లతో కలిసి చూపించిన చొరవ అద్భుమని కొనియాడారు. సైన్యంలో సేవ చేస్తూ వీర మరణం పొందిన జవాన్ల అంత్యక్రియలు మొదలుకొని అన్ని విషయాలలో సైనిక్ వెల్ఫేర్ అధికారులు స్పందిస్తున్న తీరు అమోఘం అన్నారు. వన్ స్టేట్ వన్ అసోసియేషన్ టీం సభ్యులు అందరి తరపున శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆంధ్రప్రదేశ్ సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మాజీ సైనికుల కు అత్యుత్తమ సేవలు అందించాలని మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తెలిపారు.అంతిమంగా రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ బోర్డు కార్యాలయంలో పని చేస్తున్న పలువురు ఉద్యోగస్తులను దుశ్శాలువాలతో సన్మానించి డైరెక్టర్ బ్రిగేడియర్ వి వెంకట రెడ్డి కి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైనిక్ వెల్ఫేర్ అధికారులు డిప్యూటీ డైరెక్టర్ సత్య ప్రసాద్, ఫ్లైట్ లెఫ్టినెంట్ బాలాజీ, భక్తవత్సల రెడ్డి, జిల్లా అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మొహమ్మద్ ఆయూబ్, జిల్లా అసోసియేషన్ సెక్రటరీ షేక్ మెహబూబ్ సుల్తాన్, జాయింట్ సెక్రటరీ టి సుబ్బారావు, గుంటూరు అసోసియేషన్ ప్రెసిడెంట్ పెద్ది వెంకట రామి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, సెక్రటరీ నరసింహం, నిజాం పట్నం సెక్రటరీ మొహమ్మద్ గౌస్, బాపట్ల అసోసియేషన్ ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు కృష్ణా రావు, తాడివాక రుఖ్మ ధర రావు, అబ్దుల్ రజాక్ మొదలగు మాజీ సైనిక ప్రతినిధులు పాల్గొన్నారు.





## సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి

### స్టేట్ బ్యాంక్- బ్యాంక్ మేనేజర్ నరేంద్ర



**కాశినాయన మార్చి 0 1 (నవభూమి)** ప్రస్తుత పరిస్థితులలో సైబర్ నేరగాళ్ళ పెరిగిపోతున్నారని,అపరిచిత ఫోన్ల సంభాషణలు, పోలీసు లు,కోర్టులు,సిబిఐ అంటూ మోసం చేస్తూ అమాయక ప్రజలను నిలు వున ముంచుతున్నారని వారి పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని రంగసముద్రం స్టేట్ బ్యాంక్ మేనేజర్ నాగిశెట్టి నరేంద్ర పేర్కొన్నారు.కడపజిల్లా పోరుమామిళ్ల స్టేట్ బ్యాంక్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రంగసముద్రం శాఖ మేనేజర్ నరేంద్ర ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిం చారు.తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్న వెంకటసుబ్బయ్య సమక్షంలో కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొద్దుటూరుకు చెందిన బాబు కల్చరల్ ఈవెంట్స్ వారు వైఎం బాబు, వై. ఆంజనే యులు ఈ కళాజాతలో మ్యాజిక్ షో, వీధి నాటిక ప్రదర్శించారు. అద్భుత ప్రదర్శన ఇచ్చిన బాబు కల్చరల్ ఈవెంట్స్ వారిని మేనేజర్ నరేంద్ర ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల,రంగసముద్రం గ్రామస్తులు,స్టేట్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**మాడుగుల మార్చి 1 నవభూమి** మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక మోద మాంబా కాలనీ లో సత్య సాయి యూత్ విభాగం ఈ నెల 17 వ తేది నుండి 10 వ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పర్తి యాత్ర సేవా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.సత్య సాయి సేవా సమితి మందిరం లో 10 తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమం లో మాడుగుల సేవా సమితి కన్వీనర్ కె.శ్రీనివాస రావు , జిల్లా యూత్ కో ఆర్డినేటర్ పీ.శివరామ కృష్ణ , సభ్యులు జ్యోతి , ప్రీతి , రాజ్ కొండ విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్ కుమార్ గుప్తాకే చాన్స్?

**అమరావతి-నవభూమి:** రాష్ట్రానికి పూర్తిస్థాయి డీజీపీ నియామక ప్రక్రియ మొదలైంది. యూపీఎస్సీ ద్వారా పోలీసు బలగాల అధిపతి(హెచ్వోపీఎఫ్) ఎంపికకు ఫైలు కదిలింది. ఐపీఎస్ అధికారిగా కనీసం 30 ఏళ్ల సర్వీస్ ఉన్న ఏడుగురు డీజీపీ ర్యాంకు అధికారుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపింది. ప్రస్తుతం రాష్ట్ర కేడర్ ఐపీఎస్లలో అంజనీ కుమార్(1990) అత్యంత సీనియర్ కాగా, తర్వాతి స్థానంలో మాదిరెడ్డి ప్రతాప్(1991) ఉన్నారు. ప్రస్తుత ఇన్చార్జి డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతోపాటు కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి, పీఎస్ఆర్ ఆంజనేయులు 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారులు. ఆ తర్వాతి బ్యాచ్కు చెందిన నళిన్ ప్రభాత్, అమిత్ గార్గ్ పేర్లను కూడా ప్యానల్ జాబితాలో పొందుపరిచినట్లు సమాచారం. సుప్రీంకోర్టు తీర్పు మేరకు పూర్తిస్థాయి డీజీపీని నియమించాలంటే యూపీఎస్సీ ద్వారా ఎంపిక జరగాలి. రాష్ట్రంలో గత కొద్ది కాలంగా పోలీస్ బాస్ పోస్టులు ఎఫ్ఏసీ(పూర్తిస్థాయి అదనపు బాధ్యతల)తో ఉంటున్నాయి. ప్రస్తుత డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా సైతం విజిలెన్స్ డీజీగా ఉంటూ డీజీపీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇన్చార్జుల నుంచి పూర్తిస్థాయి డీజీపీ నియామకానికి మొగ్గు చూపిన రాష్ట్ర ప్రభుత్వం యూపీఎస్సీ ద్వారా డీజీపీని ఎంపిక చేసి రెండేళ్లపాటు కొనసాగించాలని భావిస్తోంది.

# ఆహ్లాదం పక్కనే అధ్వాన్నం

- పచ్చని చెట్ల సమీపంలో చెత్త చెదారం
- పట్టించుకోని అధికార యంత్రాంగం





**కలసపాడు** రహదారి ఇరువైపులా భారీ వృక్షలు పచ్చదనంతో నిండిన ఆ మార్గంలో ప్రయాణం ఎంతో అద్భుతం ..... ఇది పోరుమామిళ్ళ - గిద్దలూరు ప్రధాన మార్గంలో ఉన్న కలసపాడు పట్టణానికి కూత వేడు దూరంలో ఉంటుంది . ఈ ప్రాంతం వద్ద నెలకొన్న అహ్లాదకరమైన పరిస్థితులు కానీ , ఇలాంటి ప్రాంతంలో వాహనదారులు , స్థానికులు పకృతిని అశ్వదించలేక పోతున్నారు . వృక్షాల మధ్య యదేచ్ఛగా చెత్త , భవన నిర్మాణ వ్యర్థాలను డంప్ చేస్తున్నారు . ఫలితంగా దుర్వాసనతో వాహనదారులు ముక్కు మీద వేలు వేసుకొని వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది .పారిశుధ్యం మెరుగు పరచాలి :కలసపాడు మండలం కేంద్రంలో పొలిస్టేషన్ , ఆరోగ్య కేంద్రం , తహసీల్దార్ కార్యాలయం , మండల పరిషత్ కార్యాలయం , వెలుగు కార్యాలయలు , పలు ప్రభుత్వ కార్యాలయాలకు నిత్యం ప్రజలు రాక పోకలను సాగిస్తుంటారు . డంప్ చేసిన సమీపం నుంచి కేవలం 20 అడుగుల దూరంలో ప్రార్థన మందిరంతో పాటు రెండు చిన్న చిన్న కాలినీలు కూడా ఉన్నవి . అలాగే ఎస్ , కే , విద్యాసంస్థలు కూడా ఉన్నాయి . సమీపంలో కొంత రాజకీయ నాయకులు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకొనివెళ్ళడంలో విఫలమైయ్యారని స్థానికంగా ఉన్న పలువురు ప్రజలు స్థానికులు చెబుతున్నారు నిత్యం వేలాది గా వాహనాలు రాక పోకలు సాగిస్తుంటాయి : కలస పాడు పట్టణం లో ఉన్న పలువురు వ్యాపారస్తులు , హెూటల్ యాజమాన్యాలు , పాస్ట్ ఫుడ్ సెంటర్ , టిఫెన్ సెంటర్ , నిర్వాహకులు రాత్రి సమయాల్లో వేస్తున్నట్లు సమాచారం , పగలు ప్రభుత్వ అధికారులు ఉంటారనే ఉద్దేశ్యంతో ఇలా చేస్తున్నారు. పలుసార్లు పగలు పూట పారిశుధ్య కార్మికులు చెత్త, చెదారం ను కాల్చి వేసిన తరువాత కూడా నిత్యం అక్కడే వేస్తున్నారు . పలుమార్లు పారిశుధ్య కార్మికులు హెచ్చరించిన నేపథ్యంలో వాళ్ళను లెక్క చేయడం లేదునని తెలుస్తుంది . చెత్త చెదారం , వ్యర్థాలను రహదారికి ఇరువైపులా డంపింగ్ చేయడంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉన్నది . చెత్త నుంచి దుర్వాసనతో వాహనదారులు, మరియు విద్యార్థులు , స్థానికులు ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు . ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్త చెదారంను వేస్తున్న టిఫెన్ , పాస్ట్ ఫుడ్ తదితర హెూటల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# డాక్టర్.. గుండెనొప్పి అమ్మో.. కడుపునొప్పి

- ■ కడప రిమ్స్లో పోసాని 'ఆపసోపాలు'
- ■ మూడు గంటలపాటు పరీక్షలు
- ■ ఏమీ లేదని తేల్చిన వైద్యులు
- ■ ఆస్పత్రిలో ఉంచనక్కర్లేదని వెల్లడి



**రాజంపేట-నవభూమి:** కడప రిమ్స్లో నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణమురళీ నానా 'ఆపసోపాలు' పడ్డారు. గుండెలో నొప్పి అని ఒకసారి.. కడుపునొప్పి అంటూ ఇంకోసారి.. కేన్సర్ కావచ్చునని మరోసారి వైద్యులను టెన్షన్ పెట్టారు. చివరకు.. పోసానికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని వైద్యులు తేల్చేశారు. వైసీపీ హయాంలో చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ను, వారి కుటుంబసభ్యులను తీవ్ర పదజాలాలతో దూషించిన కేసులో పోసానికి కోర్టు 14రోజుల రిమాండ్ విధించింది. తనకు గుండెలో నొప్పిగా ఉందని శనివారం మధ్యాహ్నం జైలు సూపరింటెండెంట్ మల్రెడ్డికి తెలియజేశారు. వెంటనే పోసానిని రాజంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఈసీజీ, రక్త పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసీజీలో స్వల్ప తేడా ఉండటంతో కడప రిమ్స్కు తరలించారు. అక్కడ గుండెలో నొప్పిగా ఉన్నదంటే పరీక్షలు చేశారు. అంతా నార్మల్గా ఉందని తేలింది. స్కానింగ్లో కిడ్నీలో చిన్న సైజు రాయి ఉన్నట్టు గుర్తించారు. అది మాత్రలతో కరిగిపోతుందని వైద్యులు తెలిపారు. ఇటీవల కేన్సర్ ఉందనే అనుమానంతో టెస్ట్ చేయించుకున్నానని, మళ్లీ చెకప్ చేయాలనగా, వైద్యులు టెస్ట్లు చేసి ఎలాంటి ఆరోగ్య సమస్యలూ లేవని తేల్చారు. ఇలా మూడు గంటలకుపైగా పరీక్షలు నిర్వహించారు. ఆస్పత్రిలో ఉంచి వైద్యసేవలు అందించాల్సిన అవసరం లేదని వైద్యులు తేల్చడంతో.. తిరిగి రాజంపేట సబ్జైలుకు తరలించారు. కడుపునొప్పి, ఛాతీలో నొప్పిగా ఉందంటే కడప రిమ్స్కు తీసుకువెళ్లామని, అతనికి ఆరోగ్య సమస్యలేమీ లేవని వైద్యులు చెప్పారని రైల్వేకోడూరు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన కేవలం నాటకం ఆడారని విమర్శించారు. కాగా, శనివారం ఉదయం ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి సబ్జైలుకు వచ్చి పోసానిని ములాఖత్లో కలిశారు. రెండు ములాఖత్ల పరిమితి ముగియడంతో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును అనుమతించలేదు. దీంతో ఆయన సబ్జైలు వద్ద హల్చల్ సృష్టించారు.